# మిడ్‌నైట్ ఛానెల్

**ద్యుద్దీపాల అలంకరణతో పెళ్ళి పందిరి దగద్ధగాయమానంగా వెలిగిపోతోంది.**

**పెళ్ళికి, శోభన ముహూర్తానికి అయిదు రోజులు వ్యవధి రావటం వల్ల పెళ్ళికొచ్చిన బంధువర్గంలో అతి ముఖ్యులు తప్ప తక్కిన వాళ్ళు ఎవరిళ్ళకు వాళ్ళు తిరిగి వెళ్ళిపోయారు.**

పెళ్ళి కొడుకును ఆ అయిదు రోజులు అత్తవారు ఇల్లు కదలనివ్వలేదు. సెలవులేదని అతను గోలపెడ్తున్నా ఎవరూ వినిపించుకోలేదు. అతన్ని వెళ్ళనిస్తే శోభన ముహూర్తానికి మళ్ళీ వస్తాడనే నమ్మకం లేదు. అలా అని ఇష్టంలేని పెళ్ళికాదు. అతను ఎంతో మనసుపడి చేసుకున్న సంబంధం అది! పెళ్ళికొడుకు పైఅధికారి కేవలం ఆరు రోజులు మాత్రమే సెలవు గ్రాంటు చేశాడు. ఆపైన ఒక్కరోజు సెలవు పొడిగించినా ఉద్యోగం ఊడిపోతుందని బెదిరించాడు. అప్పటికి పెళ్ళి కొడుకు హోదాలో ఉన్న రాజశేఖరం ఉద్యోగంలో చేరి ఆర్నెల్లు మాత్రమే అయింది. నిజంగా అన్నంతపనీ చేస్తాడని ఆఫీసరుకి గొప్ప పేరుంది. అదీ రాజశేఖరం భయం!

అప్పటికీ మావగారితో వాదించాడు కూడా.

''ఏమిటండీ మీ మూఢాచారాలు? శోభనానిక్కూడా ముహూర్తం కావాలా? పెళ్ళి రోజునే పెట్టెయ్యకపోయారా? అయిదురోజులు ఆగాలా? రాట్, కుదర్దు!'' అన్నాడు.

అత్తగారు ఆ మాటలకి కదిలిపోయింది. తలపును అడ్డం పెట్టుకుని అల్లుడ్ని బతిమాలేసింది.

''బాబ్బాబూ, ఈ ముహూర్తం తప్పితే మళ్ళీ మూఢమి వచ్చేస్తుంది. నెల రోజులు ఏ ముచ్చటా లేకుండా ఆగిపోవాలి. నా మాట విని నాలుగు రోజులు ఓపికపట్టు!'' అంటూ.

''ఆ తర్వాత మూడు నిద్దర్లు అంటూ మరో రెండు రోజులు ఆగమంటే మాత్రం ఎట్టి పరిస్థితుల్లోను ఆగను. అలా ఇష్టమయితేనే ఉంటాను. లేకుండే చెప్పండి, ఇప్పుడే వెళ్ళిపోతాను'' అన్నాడు రాజశేఖరం.

అత్తగారేదో చెప్పబోతుంటే మావగారందుకుని, ''అలాగే బాబూ! తక్కిన రెండు రాత్రులు మీ ఇంట్లో గడుపుకోవచ్చునులే! ....'' అంటూ సర్ది చెప్పేశారు.

రాజశేఖరం - మనిషి అత్తారింట్లో, మనసు ఆఫీసులో అన్నట్టు నాలుగు రోజులు గడిపేశాడు. కొత్త పెళ్ళి కూతురు వసంత అతనితో నాలుగు రోజులు గడిపి వుంటే ఆ క్షణాలు అమృతమయమై ఉండేవి. కాని, ఇద్దర్నీ ఏకాంతంగా వదల్లేదు పెద్దలు. మధ్యమధ్య మెరుపులా మెరుస్తూ అతనికి కాఫీ, టిఫెన్లు, భోజనాలు, స్నాన పానాదులు మాత్రం దగ్గరుండి జాగ్రత్తగా ఏర్పాటు చేసింది వసంత.

వీలు చూసుకుని ఒకటి రెండు సార్లు అకస్మాత్తుగా ఆమెను సందిట బంధించి ఆమె పెదాల్ని కాకి ఎంగిలి చేసినా అది పెద్దగా చెప్పుకోదగ్గ సంతృప్తినివ్వలేదు ఇద్దరిలో ఎవరికీ కూడా. వాళ్ళ పాలిట డిటెక్టివ్‌గా, సైంధవుడిలా వసంత తమ్ముడు మిడిగుడ్లేసుకు చూస్తూ కాపలా కాశాడు. చాచి రెండు లెంపకాయలిచ్చుకోవాలన్న కోరికను బలవంతాన అణచుకున్నాడు రాజశేఖరం.

పోనీ, వసంతయినా తన బాధ గ్రహించి మధ్య మధ్య వాణ్ని తప్పించుకు వచ్చి తన సరసన కూచుని నాలుగు కబుర్లు చెప్పి వుంటే కొంతలో కొంత ఉపశాంతి కలిగి ఉండేది. కాని అందుకామె కాస్తయినా ప్రయత్నించినట్టు లేదు.

ఎవరికీ చెప్పకుండా అర్ధరాత్రి అక్కడ్నుంచి పారిపోదామన్న వెర్రి ఆవేశం, ఉక్రోషం కలిగేవి. అయితే పెద్ద మనిషి తరహాగా ఆలోచించి ఆ ప్రయత్నం విరమించాడు.

అతి కష్టంమీద రెండు రోజులు గడిచాయి. రాజశేఖరం వసంతను ఒంటరిగా దొరకబుచ్చుకుని, తన ఉక్రోషం కక్కేశాడు.

''ఏంటి నీ అతి గడుస్తనం? మొగుడనే వాడికేం అవసరాలుంటాయో, ఏం తిన్నాడో, ఎలా వున్నాడో చూసుకోవాలా, వద్దా?... ఓ పక్క సెలవు వ్యర్థంగా పోతుంటే ఏ అచ్చట ముచ్చట లేకుండా, కనీసం కొత్త పెళ్ళాంతో సరదాగా కబుర్లయినా చెప్పుకోకుండా గోడకు చేర్చిన పళ్ళెంలా ముడుచుక్కూచోనా చేతులు!? అదేం కుదర్దు - ఆ ముహూర్తంతో నిమిత్తం లేకుండా నా దగ్గరకొచ్చావా సరే, లేదా నేనీరాత్రికే పోయి సెలవు కాన్సిల్ చేసుకుని జాయినైపోతాను. ఆ తర్వాత నువ్వెంత గీపెట్టినా నో ఫస్ట్‌నైట్, నథింగ్!'' బెదిరించాడు.


పెళ్ళయింతర్వాత అంత పెద్ద డైలాగు మాట్లాడిన భర్త చాలా గమ్మత్తుగా వింతగా కనిపించాడు వసంతకు. వస్తున్న నవ్వును మునిపళ్ళతో పెదాలచాటున దాచేసి అమాయకంగా కళ్ళార్పి, కాలిబొటన వేలితో నేలమీద పిచ్చిగీతలు గీస్తూ మెల్లగా అన్నది.

''మీకు బాగా కోపం వచ్చినట్టుంది. ఇప్పుడు నేనేం చెప్పినా మీ కోపం మరింత ఎక్కువవుతుందే గాని తగ్గదు. నన్నేం చెయ్యమంటారో చెప్పండి.''

''ఏం చెయ్యమని అడుగుతున్నావా? ఇలా దగ్గరకు రా!... రమ్మంటుంటే... ఊ! నీ రెండు చేతులు ఇలా ఇలా చాపు.. చాపమన్నానా?... రైట్! ఆ చేతుల్ని ఇదిగో ఇలా నా భుజాల చుట్టూ వెయ్యి... వేస్తావా, లేదా?... గుడ్!... నా వీపు చుట్టూ చేతుల్ని

# శోభన ముహూర్తం

బొమ్మిడి అచ్చారావు



బిగించు, ముఖం దగ్గరగా వచ్చాక పక్కకు తిప్పుకుంటావేం?...


నాక్కావలసింది నీ చెవులు కాదు - దొండ పళ్ళ లాంటి ఆ పెదాలు!... గుడ్‌గర్ల్! వాటిని నాకిచ్చేసి నువ్వు నిశ్చింతగా వుండు... మ్చ్... మ్చ్... మ్చ్... ఏంటలా కళ్ళు గట్టిగా మూసేసుకుంటున్నావ్? ముద్దులు మూడూ తియ్యగా ఉన్నాయా, లేదా?...'' మళ్ళీ మళ్ళీ ఆమె ముఖాన్ని ముద్దులతో ముంచెత్తి వేస్తూ ఆమె వీపును గట్టిగా బంధించి తన విశాలమైన ఛాతీకి ఆమె అందాల్ని బలంగా అదుముకుంటూ అనిర్వచనీయమైన అను భూతిని పొందాడు రాజశేఖరం. వసంత కూడా అతను చెప్పమన్నట్టల్లా చేస్తోంది. అద్వితీయమైన ఆనందంలో ఇద్దరూ తలమునకలైపోతున్న సమయంలో... ''అక్కా, అక్కా!..'' అంటూ ఫైరింజన్ గంట వాయిస్తూ వచ్చినంత వేగంగా వసంత తమ్ముడు గదిలోకి పరుగెత్తుకొచ్చేశాడు.

అమాంతం భార్యనొదిలేసి, బావమరిది వంక గుడ్లురిమి చూశాడు రాజశేఖరం. అతని కోపతాపా లకేమాత్రం చలించని సదరు బావమరిది వసంత వైపు సీరియస్‌గా చూశాడు.

''నిన్ను అమ్మ రమ్మంటోంది'' అన్నాడు సిన్సియర్‌గా.

వసంత క్షమించమన్నట్టు జాలిగా బేలగా భర్త ముఖంలోకి చూసింది. తనను వదలి వెళ్ళటం ఆమె క్కూడా సుతరామూ ఇష్టంలేదని, కమ్మటి కల చెదిరి పోయినందుకు, సుఖానుభూతి నుంచి దూరం కావటం వలన కలిగిన అశాంతి, అసంతృప్తి ఆమెను కూడా బాధిస్తున్నాయని గ్రహించిన రాజశేఖరం - బావమరిది మీది కోపాన్ని దిగమింగుకుని గది బయ టకు వచ్చేశాడు.

ఛ, మంచి అవకాశం చేజారిపోయింది. ఆమె తనకెంతో సహకరించింది. తను చెప్పినట్టే చేసింది.




మరికొద్ది క్షణాలు అదే పరిస్థితి కొనసాగి వుంటే ఆమె తనకు మరెంతగానో సన్నిహితమై ఉండేది. మరికాస్త ముందుకు సాగివుంటే ఆమె తన కౌగిట్లో కరగిపోయి తనలో ఆమె, ఆమెలో తను ఐక్యమైపోయి ఒకే స్వరూపమై పోయుండేవాళ్ళం!.. బాడ్‌లక్!

అత్తగారు తన ముందుకు రాదు. ఆమె అత్త హోదాలోకి ఎదిగినా ఆమె వయసు నిండా నలభయ్యేళ్ళు కూడా ఉండవు. తొలికాన్పు ఆడపిల్ల కావడంతో ఆమె పెళ్ళికెదిగి పోవటంతో అత్తగా మారక తప్పలేదు. అయితే వసంత, ఆమె తల్లి - తల్లీ కూతుళ్ళులా కాక అక్కాచెల్లెళ్ళులాగా కనిపిస్తారు. ఆ మాటకొస్తే వసంత కన్నా లేతగా కనిపిస్తుంది ఆమె తల్లి!

రాజశేఖరానికి వాళ్ళ కుటుంబంలోని నలుగురు వ్యక్తుల్లోను నచ్చని వ్యక్తి - బావమరిది ఒక్కడే! తక్కిన ముగ్గురు - అత్తమామలు, వసంత. అత్తమామలు చాలా మంచివారు. వసంత సరే - తాను ఏరికోరి చేసుకున్న అపురూప లావణ్యవతి! బావమర్ది పేరు ఏ సైంధవుడో, మరో రాక్షసుడి పేరో అయితే బావుండుననుకున్నాడు గాని వాడి పేరు చాలా అందంగా వుంది - నిఖిలేష్! వాడు కూడా పేరుకు తగినట్టు అందంగానే ఉంటాడు. వసంతకు అచ్చు కార్బన్ కాపీలా వుంటాడు. అందుకే వాడిమీద కోపం వచ్చినా, వెంటనే తగ్గిపోతుంది. నిజానికి వాడి తప్పేం లేదు. పెద్ద వాళ్ళు వాడికప్పగించిన పనిని సక్రమంగా నిర్వహిస్తున్నాడు - సిన్సియర్ ఆఫీసర్లాగా.

ఆ రోజు వంటకాలు చాలా రుచిగా, మనోరంజకంగా ఉన్నాయి. రాజశేఖరానికి ఇష్టమైన గుత్తి వంకాయ కూర, దోసకాయ పప్పు, బంగాళాదుంప ఫ్రై, దొండకాయ వేపుడు, కొత్తిమీర పచ్చడి, ఆవకాయ, అప్పడాలు, వడియాలు, గడ్డ పెరుగు - ఓహ్, ఒకదాన్ని మించి మరొకటి.

ఉదయం తామిద్దరి మధ్య సన్నిహితత్వం పెరిగినప్పట్నుంచి తన సన్నిధి కోసం తహతహలాడిపోతోంది వసంత. ఏదో సాకుతో ఆ సంఘటన తర్వాత మూడు నాలుగుసార్లు తనను కాఫీ, బోర్నవిటా, మినప సున్నుండలు, జంతికలు సరఫరా చేయటానికి తన గదిలోకి వచ్చింది. కాని నిఖిలేష్ ఆమెను నీడలా వెన్నంటే ఉన్నాడు. కొంటె నవ్వులతో, కంటి సైగలతో అతన్ని అలరిస్తూనే ఉందామె. ఎదురుగా పంచభక్ష్య పరమాన్నాలు పెట్టుకుని ఆకలితో అలమటించటం ఎంత బాధాకరమో అతనికి తెలిసి వచ్చింది.

పెళ్ళికి ముహూర్తం పెట్టుకోవటం వరకు ఫరవాలేదు కాని, శోభనానికి ముహూర్తమెందుకు? పోనీ, ముహూర్తం కావాలనుకుంటే అయిదు రోజులపాటు మంచి ముహూర్తమే దొరకలేదా వాళ్ళకు? పెళ్ళితో ముడిపడిపోయిన తమ రెండు జీవితాలు ఒకటై మనసులు కూడా ఏకమయ్యాక, తమ శరీరాలు కూడా ఒకటై మన్మథ సామ్రాజ్యాన్ని ముహూర్తం పేరుతో వ్యర్థంగా గడపటం తెలివిలేని పని. ఈ పెద్ద వాళ్ళకు బుద్ధి లేదు. చిన్నవాళ్ళ మనసులు తెలుసుకుని వాళ్ళ సుఖసంతోషాలకు ఆటంకం లేనివిధంగా ఏదొక ఏర్పాటు చేయకూడదా?

ఆ క్షణం - పెద్దవాళ్ళ ఛాందసభావాల మీద, అర్థం పర్థంలేని ముహూర్తాల మీద చాలా ఆగ్రహం కలిగింది రాజశేఖరానికి. ఇంకా మధ్యలో మూడు రోజులు గడిస్తేనే గాని ఆ ఘడియ రాలేదు. మూడు రోజులు- డెబ్బయ్ రెండు గంటలు! తనకి డెబ్బయి రెండు సంవత్సరాలుగా అనిపిస్తోంది. తను మానసికంగా ముసలివాడై పోతాడేమో - ఈ లోపల.

భోజనాలయ్యాక మావగారు తన గదిలోకి తొంగి చూసి ''కాసేపు నిద్రపోతారా అల్లుడు గారూ, పక్క వేయిస్తాను'' అన్నాడు.

రాజశేఖరం మొహమాటంగా నవ్వి, ''ఇప్పుడున్న పక్క బాగానే ఉంది కదండీ!'' అన్నాడు. ఎందుకో 'మావగారూ' అని సంబోధించాలంటే తనకు ఇబ్బంది అనిపిస్తుంది. ఆయన కూడా చిన్న వయసు వ్యక్తే! ఇంకా పధ్నాలుగేళ్ళ సర్వీస్ ఉన్న ఇంజనీర్ ఆయన. ఇంకా కుర్రాడి లాగానే కనిపించే శరీర దారుఢ్యం ఉన్న మనిషి. ముహూర్తం ముందుకు తీసుకు రమ్మని అడగాలనుకుని, మొహమాటం అడ్డొచ్చి మానేశాడు.

ఆయన లోపలకు రాలేదు. గది బయటి నుంచే వెళ్ళిపోయాడు. తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు రాజశేఖరం. అస్థిమితంగా మంచం మీద దొర్లాడు. మెత్తని కుషన్ పరుపు ముండ్ల కంపలా అనిపించింది.

తలుపు చిన్నగా శబ్దమైతే గుమ్మం వైపు తల తిప్పిన అతని కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవయ్యాయి. ఆ వెంటనే ఆనందంగా ఈల వేయాలనుకుని సైంధవుడు వింటాడని భయంవేసి ఆ ప్రయత్నం విరమించుకున్నాడు.

వసంత మౌనంగా మంచం పక్కన నిల్చుంది. రాజశేఖరం ఆమె చేయి పట్టి ఒక్కసారిగా తనమీదికి లాక్కున్నాడు. ఆమె పైన, రాజశేఖరం కింద - పరుపు మీద పడిపోయారు.

''అబ్బ, వదలండి! మా తమ్ముడు ఏ క్షణం లోనైనా వచ్చేస్తాడు. ఈ లోపల సరదాగా ఏమైనా కబుర్లు చెప్పండి. మీ మాటలు వింటుంటే నన్ను నేను మరచిపోతాను'' అన్నది వసంత అతని కళ్ళలో కళ్ళుపెట్టి.

''నాకు మాత్రం విలువైన క్షణాల్ని కబుర్లతో వేస్ట్ చేయకూడదనిపిస్తుంది...'' అంటూ ఆమెను తన మీది నుంచి పరుపు మీదకు దొర్లించి, ఆమె మీద బరువు ఆనకుండా ఆమె ముఖాన్ని రెండు చేతుల తోను సుతారంగా పట్టుకుని గాఢంగా ముద్దు పెట్టుకున్నాడు. ఆమె ముఖంమీద, కంఠం మీద, గుండెల మీద, నాభీమీద, ఇంకా అలా దిగువ వరకు ముద్దులు పెట్టబోతుంటే అతని జుట్టు గట్టిగా పట్టుకుని ఆపేసి, సిగ్గుతో వంకర్లు తిరిగి పోయింది వసంత. ఆమెలో మదన తాపం ప్రజ్వరిల్లటం ప్రారంభించింది.

''ఏమండీ, ఇక చాలు, నన్ను వదిలిపెట్టండి.

తలుపు గడియ కూడా పెట్టలేదు. నాన్నగారు వసరా లోనే ఉన్నారు. అమ్మకూడా నాన్నగారి పక్కనే ఉంది. ఇంట్లో ఇంకా ముఖ్యమైన బంధువులున్నారు. మనం ఇప్పుడు తొందరపడితే, అమ్మా నాన్నలకు బంధువుల్లో తలవంపులు కాదా!?'' అన్నది వసంత.

''వసూ, ఇంతకన్నా మంచి అవకాశం మళ్ళీ మనకు రాదు. మనం పది మంది మధ్య భార్యాభర్తలమైన వాళ్ళం. మీ బంధు వర్గానికి ఈ లోకానికి ఎందుకు భయపడాలి? మనం కాని పనేం చేస్తున్నాం? మనం ఇలా స్వేచ్ఛగా వుండటానికే పెళ్ళి అనే లైసెన్స్ పొందాం. ముహూర్తాల పేరుతో ఇంకా ఎందుకిలా దూరంగా, నిస్సారంగా బతకాలి?'' ఆవేశంగా అంటూ మరింత ఆవేశంగా ఆమె శరీరాన్ని తన బాహువుల మధ్య నలిపేస్తున్నాడు రాజశేఖరం.


సరిగ్గా అప్పుడే, ''అమ్మా... వసూ...'' అన్న పిలుపు వినిపించింది బయటి నుంచి. ఒక్క ఉదుటున పక్కమీది నుంచి లేచి బయటకు పరుగెత్తబోయి చీర శరీరం మీది నుంచి జారిపోయిందన్న సంగతి గుర్తించి, ఆ పరిస్థితి కల్పించిన భర్త వంక క్రీగంట చూస్తూ చకచకా కట్టేసుకుని, తన వంక కోపంగా, నిరాశగా చూస్తున్న భర్త వంక తడికళ్ళతో మరోసారి చూసి తలుపు తెరుచుకుని బయటకు వెళ్ళిపోయింది వసంత.

ఈసారి రసభంగం జరిగింది అత్తగారి వల్ల కావటంతో ఎవర్ని నిందించాలో అర్థంకాలేదు రాజశేఖరానికి. ఏమైనా సరే, ఈ రాత్రికి వసంతను పూర్తిగా తనదాన్ని చేసుకోవాలి. ఇక నిగ్రహించుకోవటం తన శక్యం కాదు... ఇంపాజిబుల్!

టేబిల్ మీద న్యూస్ పేపర్లు, మేగజైన్స్ చాలా వుంచారు. వాటిలో నుంచి జ్యోతి వారపత్రికను తీసుకున్నాడు. ఆ వార పత్రికలో తను మొదటిగా చదివే కథ – ఆ పత్రికకే హైలైట్. కాని... ఇప్పుడా కథ చదివితే తనకు మదనతాపం పెరుగుతుందే గాని ఉపశమనం కలగదు. అయినా ఆ కథ కోసం అతని కళ్ళు ఆత్రంగా చూశాయి. వేళ్ళు వేగంగా అరవై నాలుగో పేజీని తిప్పాయి. సరిగ్గా ఆ కథ కూడా తొలి రేయి ముచ్చట్ల గురించే. అందులోని శోభన పెళ్ళి కొడుకు పాట్లు చదువుతుంటే తన కన్నా అతనే నయమనిపించింది. శృంగార రసం హాస్యరసం సమపాళ్ళలో కలబోసిన కథ అది.

కథ చదివి లేచి బట్టలు వేసుకుని బయటకు వచ్చాడు. తనని చూసి వరండాలో ఉన్న అత్తగారు చటుక్కున లేచి లోనికి వెళ్ళిపోయింది. మావగారు లేచి ''రండి... రండి...'' అంటూ సాదరంగా ఆహ్వానించాడు.

''ఇప్పుడే బయటకు వెళ్ళి వస్తానండి.....''




అంటూ సమాధానం కోసం చూడకుండా వీధిలోకి వెళ్ళి పోయాడు రాజశేఖరం. చీకటి పడటానికి సిద్ధంగా ఉంది.

కాని, నాలుగు రోడ్లు తిరిగేసరికి విసుగొచ్చింది. కళ్ళలో వసంత సౌందర్యమే మెదుల్తోంది. ఊహు! తన శక్యం కాదు. ఈ రాత్రికి ఎల్లాగైనాసరే, వసంతను తన గదిలోకి ఎత్తుకొచ్చి అయినా సరే, ఫస్ట్‌నైట్ జరిపేసుకోవాలి. ఏమిటో, తనకి ప్రతిక్షణం అదే ధ్యాస. తనకు అందని వాటిని అందుకోవాలనే కాంక్ష మనిషికి అతి సహజగుణం. 'నెసెసిటీ ఈజ్ ద మదర్ ఆఫ్ ఇన్వెన్షన్' - అన్నారందుకేనేమో! తన నెసెసిటీ వసంత తోటి ఫస్ట్ నైట్ – అంతే!

గుమ్మంలోనే సైంధవుడు ఎదురై చిరునవ్వుతో పలకరించాడు, 'బావగారూ! నా డ్యూటీ ముగిసింది. నన్నింక తిట్టుకోకండేం.. అయామ్ వెరీ సారీ! మిమ్మల్ని చాలా బాధపెట్టాను కదూ!'' అంటూ.

రాజశేఖరానికి వెంటనే ఆ మాటలకర్థం తెలియలేదు. కాని, తన గదిలోకి అడుగు పెడుతూనే ఆశ్చర్యపోయాడు. గది స్వరూపమే మారిపోయింది. శుభ్రంగా కడిగి ముగ్గులు పెట్టేశారు. మల్లె, జాజి పూల వాసన అత్తరు పరిమళాలతో మిక్స్ అయిపోయి మత్తును కలిగిస్తుంటే విస్తుపోయి చూస్తున్నాడు. పక్క బట్టలు మారిపోయాయి. సరికొత్త బెడ్‌షీట్సు తెల్లని మల్లెపూలతో పోటీపడుతున్నాయి.

''వేడినీళ్ళు సిద్ధంగా ఉన్నాయి బావ గారూ! స్నానానికి రండి'' అంటూ వచ్చాడు నిఖిలేష్. ఇప్పుడు వాడ్ని చూస్తుంటే కసి, కోపం కలగటం లేదు సరికదా ముద్దొస్తున్నాడు వెధవ!

పన్నీరు కలిసిన నీటితో స్నానం చేయగానే వేడి వేడిగా భోజనాలు వడ్డించేశారు. రాజశేఖరం దృష్టి భోజనం మీద లేదు. తన అర్ధాంగి కోసం కళ్ళు వెతుకుతున్నాయి. కాని వసంత ఎక్కడా కనిపించలేదు.

❑❑❑

గదిలోకి వసంత అడుగుపెట్టీ పెట్టగానే గడియ వేసేసి సుడిగాలిలా ఆమెను అల్లుకుపోయి బెడ్ మీదకు లాక్కుపోయాడు రాజశేఖరం.

''ఏమిటోయ్, ఇంత అర్జంటుగా ఏర్పాట్లు జరిగిపోయాయి! ఇంకా ముహూర్తం మూడు రోజులుందేమో!'' అన్నాడు గుసగుసగా.

''ఇదంతా మా అమ్మ నిర్ణయం. మధ్యాహ్నం మీ తొందరపాటు చూసేసింది. ఇక ఆలస్యం చేస్తే తమ పరువు నిలబడదని వెంటనే నాన్న గారితో చెప్పి, అప్పటికప్పుడు ముహూర్తాలు ముందుకు తెప్పించేసింది. అయినా అంత ఆత్రం దేనికి బాబూ, నేనెక్కడికి పారిపోతాను!? హుష్, పక్కటెముకలు విరిగిపోయింటాయి. కాసేపు ఏమైనా కబుర్లు చెప్పకూడదా?'' అంటున్న వసంత నోటిని పెదాలతో మూసేశాడు రాజశేఖరం.

''ఇప్పటికే ఎన్నో అమూల్యమైన క్షణాల్ని వేస్ట్ చేసేశాం. నో కబుర్లూ కాకరకాయలూ...'' అంటూ ఆమె శరీరంలోని ప్రతి అణువును చేతులతో తడిమేస్తూ ఆమె శరీరం మీద రీసెర్చి చేయటం మొదలెట్టాడు రాజశేఖరం.

భర్త చర్యలకు తనువెల్ల పులకించిపోతుండగా గువ్వలా అతని కౌగిట్లో ఒదిగిపోయింది వసంత.